
శంకరపట్నం: కొత్తగట్టులో బతుకమ్మతో ఎంపీపీ ఉమ్మెంతల సరోజన, తదితరులు


మానకొండూర్: బతుకమ్మను ఎత్తుకున్న సుడా చైర్మన్ జీవీఆర్


మానకొండూర్: వాయినాలు ఇచ్చుకుంటున్న మహిళలు

# బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో..


తిమ్మాపూర్‌లో బతుకమ్మ ఆడుతున్న ఎంపీపీ వనిత, మహిళలు

- **మానకొండూర్ నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా సద్దుల బతుకమ్మ సంబురాలు**
- **ఆడిపాడిన మహిళలు, యువతులు**

తిమ్మాపూర్, అక్టోబర్ 22: మానకొండూర్ నియోజకవర్గ వ్యాప్తంగా ఆదివారం సద్దుల బతుకమ్మ సంబురాలు ఘనంగా జరిగాయి. బతుకమ్మ పాటలు, కోలాటాలతో పల్లెల్లో వీధులన్నీ మార్మోగాయి. మహిళలు ఇంటికో బతుకమ్మను పేర్చి ప్రధాన కూడళ్లు, ఆలయాల ఆవరణలో బతుకమ్మ ఆడారు. తిమ్మాపూర్ గ్రామంలో ఎంపీపీ కేతిరెడ్డి వనితాదేవేందర్‌రెడ్డి స్థానిక మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు. కొత్తపల్లిలో జడ్పీటీసీ ఇనుకొండ శైలజాజితేందర్‌రెడ్డి వేడుకల్లో పాల్గొన్నారు. పలు గ్రామాల్లో మహిళా సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు బతుకమ్మ ఆడారు. నుస్తులాపూర్‌లో సర్పంచ్ రావుల రమేశ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన లైటింగ్ షో కనువిందు చేసింది.

**తిమ్మాపూర్ మండలంలో..**

తిమ్మాపూర్ రూరల్, అక్టోబర్ 22: మండలంలోని లక్ష్మీదేవిపల్లి, నేదునూర్ తదితర గ్రామాల్లో బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రధాన కూడళ్లలో బతుకమ్మ ఆడిన మహిళలు, అనంతరం బతుకమ్మలను నిమజ్జనం చేసి, వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. కార్యక్రమాల్లో సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

**మానకొండూర్‌లో..**

మానకొండూర్, అక్టోబర్ 22: మండల కేంద్రంలో చెరువుకట్టవద్ద, తూర్పు దర్వాజ, వేంకటేశ్వర స్వామి ఆలయం, గడిమహల్, నెల్లివాడ, గణేశ్‌నగర్, ఆదర్శనగర్, రాజీవ్‌నగర్, సంజీవ్‌నగర్ తదితర చోట్ల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మానకొండూర్ పెద్దచెరువు వద్ద బతుకమ్మలను నిమజ్జనం చేయడానికి అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. కరీంనగర్ నుంచి మహిళలు అధిక సంఖ్యలో వచ్చి చెరువుకట్టపై బతుకమ్మ ఆటపాటలతో సందడి చేశారు. మానకొండూర్ సీఐ రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది చెరువుకట్ట వద్ద ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పర్యవేక్షించారు.

మానకొండూర్ రూరల్, అక్టోబర్ 22: మండలంలోని ముంజంపల్లి, చెంజర్ల, గంగిపల్లి, కొండపల్కల, ఊటూర్, వెల్ది, రంగపేట, జగ్గయ్యపల్లి, వేగురుపల్లి తదితర గ్రామాల్లో సద్దుల బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. ఆయా వేడుకల్లో సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

**శంకరపట్నంలో..**

శంకరపట్నం, అక్టోబర్ 22: మండలంలోని అన్ని గ్రామాల్లో ఆదివారం సద్దుల బతుకమ్మ పండుగను మహిళలు ఆనందోత్సాహాల మధ్య జరుపుకొన్నారు. పలు గ్రామాల్లో యువతులు దాండియా, కోలాటాలు ఆడారు. అనంతరం సమీపంలోని వాగులు, చెరువులు, కుంటల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. ఎస్‌ఐ లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఆయా గ్రామాల పంచాయతీ పాలకవర్గాలు బతుకమ్మ ప్రదేశాల్లో అన్ని ఏర్పాట్లు చేశాయి. మహిళా ప్రజాప్రతినిధులతో పాటు మహిళలు పెద్ద సంఖ్యలో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు.


చిగురుమామిడి: అమెరికాలోని చార్లెస్ సిటీలో బతుకమ్మలతో కరీంనగర్ మహిళలు

**గన్నేరువరంలో..**

గన్నేరువరం, అక్టోబర్ 22: మండలంలోని అన్ని గ్రామాల్లో ముఖ్య కూడళ్లు, ఆలయాల ఆవరణలో మహిళలు సద్దుల బతుకమ్మ ఆడారు. రాత్రి వేళ ఊరి చెరువులు, వాగుల్లో నిమజ్జనం చేశారు. పోయి రా బతుకమ్మ, పోయి మళ్లీ రా అంటూ సాగనంపారు. ముత్తయిదువలు ఒకరికొకరు గంధం, పసుపు పూసుకొని, సత్తిపిండి వాయినం ఇచ్చి పుచ్చుకున్నారు.

**చిగురుమామిడిలో..**

చిగురుమామిడి, అక్టోబర్ 22: చిగురుమామిడి, రేకొండ , బొమ్మనపల్లి, ఇందుర్తి, గాగిరెడ్డిపల్లె, సుందరగిరి, ముది మాణిక్యం తదితర గ్రామాల్లో బతుకమ్మ సంబురాలు ఘనంగా జరిగాయి. చిగురుమామిడిలో ఎంపీపీ కొత్త వినీత మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు.

## వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు

హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్, డాక్టర్ సమిత దంపతులు హనుమకొండలోని నివాసంలో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గాదేవికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నియోజకవర్గ ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు.

## అమెరికాలో బతుకమ్మ సంబురాలు

అమెరికాలోని నార్త్ కరోలియన్ స్టేట్‌లోని చార్లెస్ సిటీలో కరీంనగర్‌కు చెందిన వందల కుటుంబాలు ఆదివారం సద్దుల బతుకమ్మ వేడుకలు జరుపుకొన్నాయి. ఈ సందర్భంగా మహిళలు బతుకమ్మలను పేర్చి ఆడిపాడారు.


చిగురుమామిడిలో బతుకమ్మ ఆడుతున్న ఎంపీపీ కొత్త వినీత


మానకొండూర్ రూరల్: మద్దికుంటలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


తిమ్మాపూర్ రూరల్: నుస్తులాపూర్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు, యువతులు


చిగురుమామిడి: రేకొండలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


మానకొండూర్: మండల కేంద్రంలో బతుకమ్మలతో మహిళలు


శంకరపట్నం: తాడికల్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


గన్నేరువరం: పారువెల్లలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు